RNI No. APTEL/2010/ 36692 AKSHARA PRAKASAM aksharaprakasam@gmaiil.com

అక్షర ప్రకాశం

Published From Prakasam People News Paper

సంపుటి : 16 సంచిక : 3 అక్టోబర్ 20 మంగళవారం 2026 ప్రకాశం పేజీలు : 4 వెల - 2

స్థానిక సంస్థల్లోనూ

కూటమికి జై కొట్టండి

సీఎం చంద్రబాబు పిలుపు

- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మూడు రెట్ల వేగంతో సాగుతుందని హామీ
- అభ్యర్థుల ఎంపికలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం స్థానాలు కేటాయింపు
- విద్యావంతులకు, విధ్వంసకారులకు మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలు
- గత ప్రభుత్వ హయాంలోని అరాచకాలపై వీడియోలను ప్రదర్శించిన ముఖ్యమంత్రి

అమరావతి, అక్టోబర్ 19 : సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కడితే, కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల కలయికతో 'ట్రిపుల్ ఇంజన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్ఠం చేసేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలతో క్షేత్రస్థాయిలో నాయకత్వం బలపడుతుందని, అందుకే సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని వివరించారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే గ్రామీణ ఎన్నికల్లోనూ ఇదే స్థాయిలో కసరత్తు చేస్తామన్నారు. 'ఆయారాం గయారాం' సంస్కృతికి స్వస్తి పలుకుతూ, మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభీష్టానికి ప్రాధాన్యతనిస్తూ, సామాజిక పునరేకీకరణ (సోషల్ రీ-ఇంజనీరింగ్) చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు 63.6 శాతం స్థానాలు కేటాయించామని, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు ఇచ్చి పెద్దపీట వేశామని వెల్లడించారు. విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికే టికెట్లు ఇచ్చామని, ప్రతి మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని చంద్రబాబు పేర్కొన్నారు.

చెప్పాం.. చేస్తున్నాం..

2024 సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, ఇది అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమమని కొనియాడారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. విశాఖ, విజయవాడల్లో సంపూర్ణ హక్కులతో ఇళ్ల పట్టాలు, 'రాజముద్ర'తో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, డేటా సెంటర్ల నుంచి డిఫెన్స్ ప్రాజెక్టుల వరకు భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. 2029 నాటికి 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య పోటీ

ఈ స్థానిక ఎన్నికలు విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య జరుగుతున్న పోటీ అని చంద్రబాబు అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ అజెండా అయితే, హింసను ప్రేరేపించడమే 'గొడ్డలి పార్టీ' విధానమని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడినా ఆ పార్టీకి బుద్ధి రాలేదని, స్థానిక ఎన్నికల్లోనూ విధ్వంసానికే ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు తన అవినీతి, అక్రమాల నుంచి రక్షణ పొందేందుకే 'జెన్-జీ' అంటున్నారని, వారిని పావులుగా వాడుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. "గొడ్డలి పార్టీ చేసిన అకృత్యాల నుంచి జెన్-జీ కాపాడాలా?" అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో నాటి అక్రమాలను ప్రశ్నించిన ఎస్ఈసీపైనే ఎదురుదాడి చేసి, ఆయన ప్రాణరక్షణ కోసం కేంద్రాన్ని ఆశ్రయించే దుస్థితి కల్పించారని గుర్తుచేశారు. గత ప్రభు త్వంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూములను దోపిడీ చేయాలని చూశారని, ప్రజల ఆస్తులపై నాటి సీఎం తన బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. దేవాలయాలను అపవిత్రం చేసి, కల్తీ ప్రసాదాలు తయారు చేయించారని, ప్రస్తుతం తాము పవిత్ర వాతావరణాన్ని నెలకొల్పుతున్నామని చెప్పారు.

ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ

వి.మాడుగుల, అక్షర ప్రకాశం : అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీటీసీ ఎన్నికల విధులపై అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో జోనల్ అధికారులు, రూట్ అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలతో పాటు ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ అనంతరం సామగ్రిని తిరిగి స్వీకరించడం, ఓట్ల లెక్కింపు సమయంలో పాటించాల్సిన విధానాలపై వివరించారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులకు పలు సూచనలు అందించారు.

ఎనిమిది టన్నుల భారీ లడ్డు తయారీ.. రత్న బేకరీ ప్రత్యేకత. ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, అక్షర ప్రకాశం : రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చిలకలూరిపేటలో ఎనిమిది టన్నుల భారీ లడ్డును తయారు చేయడం జరిగిందని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గుంటూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కోసం ఈ భారీ లడ్డును ప్రత్యేకంగా రూపొందించారు. చిలకలూరిపేట పట్టణంలోని దశాబ్దాలుగా మంచి పేరున్న 'రత్న బేకర్స్' ప్రొప్రైటర్ నాగేశ్వరరావు మరియు వారి కుమారుడు అభిషేక్ ఆధ్వర్యంలో ఈ ఎనిమిది టన్నుల లడ్డు తయారీ ప్రక్రియ ఎంతో శ్రమతో కూడుకున్నదని ఆయన కొనియాడారు. ఈ అద్భుతమైన కార్యక్రమానికి డి.ఎన్.డి. సురేష్ స్పాన్సర్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. గత 40 ఏళ్లుగా చిలకలూరిపేటలో బ్రాండెడ్‌గా కొనసాగుతున్న రత్న బేకరీస్ ల్యాండ్‌మార్క్‌ను ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళ్లారని ప్రత్తిపాటి పుల్లారావు ప్రశంసించారు. గుంటూరులో ప్రజల సందర్శనార్థం ఈ లడ్డును ప్రత్యేక ర్యాలీ నిర్వహించి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకను విజయవంతంగా తయారు చేసిన నాగేశ్వరరావు మరియు అభిషేక్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

సత్తెనపల్లి ప్రజావేదికలో స్థానిక సంస్థల ఎన్నికలపై విస్తృత స్థాయి సమావేశం

సత్తెనపల్లి, అక్షర ప్రకాశం : సత్తెనపల్లి ప్రజావేదిక నందు స్థానిక సంస్థల ఎన్నికలపై ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, సర్పంచ్ అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్నా గారు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి సత్తెనపల్లి నియోజకవర్గంలో కూటమి జెండా ఎగురవేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీని బలోపేతం చేయాలని, గ్రామ స్థాయి నుంచే కూటమి ఐక్యతను చాటాలని దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికలో కష్టపడిన కార్యకర్తలకు, నిజమైన కూటమి నాయకులకు ప్రాధాన్యత ఉంటుందని, అందరినీ కలుపుకుని వెళ్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు

- సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష - 28 జెడ్పీటీసీ, 419 ఎంపీటీసీలకు ఎన్నికలు

నరసరావుపేట, అక్షర ప్రకాశం : పల్నాడు జిల్లాలో ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నిక లను పారదర్శకంగా, నిష్పక్షపా తంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యం త్రాంగం సర్వసన్నద్ధ మయ్యాయి. సోమవారం సాయంత్రం నరసరావు పేట రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజనా శ్రీహర్ష ఎన్నికల కార్యాచరణను వెల్లడిం చారు. ఎంపీటీసీలకు మండలాల్లోని రిటర్నింగ్ ఆఫీసర్లు నామినేషన్లు స్వీకరిస్తారని, జడ్పిటిసిలకు నరస రావుపేట ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష స్వీకరిస్తారని తెలియజేశారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఈరోజు 19.10.26 సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేష న్‌లు అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 24వ తేదీ స్క్రూటినీ జరుగుతుందని, అందులో రిజెక్ట్ అయిన నామినేషన్లకు 25వ తేదీన అప్పీల్ కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎంపీటీసీ అభ్యర్థులు ఆర్డిఓ ఆఫీసుల లోను, జడ్పిటిసి అభ్యర్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విత్ డ్రాయల్స్ మరియు ఫైనల్ కంటెస్ట్ ఇన్ క్యాండిడేట్స్ లిస్ట్ 27వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. నవంబర్ మూడో తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, కౌంటింగ్ నవంబర్ 5వ తేదీ ఉదయం 8 గంటల నుండి జరుగుతుందని, ఫలితాలు కూడా కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే విడుదల చేయడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. జిల్లాలోని 28 జెడ్పీటీసీ,419 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. 12,42,000 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీల కోసం 1,548 పోలింగ్ కేంద్రాలు (706 హైపర్ సెన్సిటివ్, 488 సెన్సిటివ్) ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కోసం ప్రతి మండల స్థాయిలో స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎంసీసీ టీమ్‌లను నియమించి, వారికి మెజిస్టీరియల్ అధికారాలు అప్పగించారు.

అక్షర ప్రకాశం
మంగళవారం 20 - 10 - 2026

చెప్పినవన్నీ చేశాం.. చెప్పనివీ చేస్తున్నాం: ప్రత్తిపాటి”

- “రెండేళ్లలో రెట్టింపు సంక్షేమం.. రెండింతల అభివృద్ధి.. ప్రజల మనసులు గెలిచిన కూటమి ప్రభుత్వం

అక్షర ప్రకాశం : విజయం అంటే ప్రజల మనసులు గెలవడమే: కూటమి ప్రభుత్వం 26 నెలల పాలనలో ప్రజల ఆశలు, ఆకాంక్షలను నిజం చేస్తు ఆచరణలో నిరూపించిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ‘చెప్పాం.. చేస్తున్నాం’ ప్రచార పత్రాలను జనసేన ఇంచార్జి తోట రాజరమేష్, నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, మున్సిపల్ ఛైర్ పర్సన్ అభ్యర్థి తోట రాజరాజేశ్వరిలతో కలిసి ఆవిష్కరించారు. రెట్టింపు సంక్షేమం.. రెండింతల అభివృద్ధి: రెండేళ్ల రెండునెలల పాలనలో అన్నివర్గాలకు రెట్టింపు సంక్షేమం అందిందని, రాష్ట్రం రెండింతల అభివృద్ధి సాధించిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేసిన కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కొనే దైర్యం లేకే వైసీపీ నామినేషన్ల దశలోనే ఎన్నికల నుంచి నిష్క్రమించిందని స్పష్టం చేశారు. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి మేలు: ప్రజలకిచ్చిన ప్రతి మాటా నిలబెట్టుకునే నిబద్ధత కలిగిన నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని, ఆయన అనుభవం, ఆలోచనలు రాష్ట్రానికి, ప్రజలకు ఎనలేని మేలు చేస్తున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా మార్చడం, ఉత్తరాంధ్ర అభివృద్ధి, రాజధాని, పోలవరం నిర్మాణాలు, సాగునీటి ప్రాజెక్టులు, ప్రపంచస్థాయి పరిశ్రమల ఏర్పాటుతో చెప్పని వాటిని ప్రజా ప్రభుత్వం ఆచరణలో పెట్టిందన్నారు. జగన్ పాలన చీకటి యుగం: చంద్రబాబు పాలన రాష్ట్రానికి స్వర్ణయుగమేనని, జగన్ పాలన ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేని చీకటి యుగమని ప్రత్తిపాటి అన్నారు. ప్రభుత్వ భూములు, ఆస్తులను తాకట్టు పెట్టిన జగన్, చివరకు ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా ప్రజల ఆస్తుల్ని కబళించే ప్రయత్నం చేశాడన్నారు. నమ్మి గెలిపించిన ప్రజల్నే మోసగించి రాష్ట్రాన్ని నట్టేట ముంచిన నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడని స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు హెచ్చరిక: జగన్ నైజాన్ని గ్రహించకుంటే వైసీపీ నాయకులు సర్వం కోల్పోతారని ప్రత్తిపాటి హెచ్చరించారు. తండ్రి మరణాన్ని, సొంత బాబాయ్ హత్యను కూడా రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకున్న స్వార్థపరుడు జగన్ అని, అలాంటి నాయకుడిపై నమ్మకం ఉంచడం మూర్ఖత్వమేనన్నారు. ప్రజా క్షేత్రంలో పోరాడలేని పార్టీ ప్రజలకు అవసరం లేదు: ప్రజా ప్రభుత్వంతో ప్రజా క్షేత్రంలో పోరాడలేని రాజకీయ పార్టీ ప్రజలకు అవసరం లేదని నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు అడకా స్వాములు అన్నారు. విష ప్రచారాన్ని, అరాచకాల్ని నమ్ముకున్న జగన్‌కు, వైసీపీకి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని సూచించారు.

ప్రజల రుణం తీర్చుకుంటాను: చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్ పర్సన్ అభ్యర్థిగా కూటమి ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని తోట రాజరాజేశ్వరి అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల సమన్వయంతో పురపోరులో తప్పక విజయం సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, జనసేన నాయకులు మునీర్, వెంకట్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

'దుర్గాదేవి అనుగ్రహంతో ప్రతి ఎన్నికలో కూటమే విజయం సాధించాలి : ప్రత్తిపాటి

- నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులకు విజయదశమి శుభాకాంక్షలు - ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉండాలి : ప్రత్తిపాటి

అక్షర ప్రకాశం : “ చెడుపై మంచి... అధర్మంపై ధర్మం.. అన్యాయంపై న్యాయం.. అజ్ఞానంపై అనుభవంతో కూడిన వివేకం గత ఎన్నికల్లో ప్రజల మద్దతుతో తిరుగులేని విజయం సాధించిందని, ఆ విజయ పరంపర స్థానిక ఎన్నికల్లోనూ కొనసాగాలని, ఆ జగన్మాత దివ్యానుగ్రహంతో ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరగాలని కోరుకుంటున్నాను. నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులకు హృదయ పూర్వక విజయదశమి (దసరా) శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఈ విజయ దశమి ప్రజలతో పాటు.. కూటమి అభ్యర్థులకు మంచి విజయాలను అందించాలని ఆకాంక్షిస్తున్నాను. చెడుపై మంచి గెలిచినట్లే.. ప్రజావ్యతిరేక విధానాలతో ముందుకు వెళ్తున్న వైసీపీపై అన్ని ఎన్నికల్లో కూటమి పార్టీలే విజయం సాధించేలా దుర్గాదేవి అనుగ్రహించాలని కోరుకుంటున్నాను. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ... ప్రజా రక్షణే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, చంద్రబాబు నాయకత్వంలో ప్రజలు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ అమ్మవారిని ప్రార్థిస్తున్నాను.” అని ప్రత్తిపాటి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి

చీరాల, అక్షర ప్రకాశం : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నవంబర్ 3న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి., ఐ.ఏ.ఎస్., సోమవారం రాత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, ఎన్నికల సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు, పోలింగ్ నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్ డి ఓ.నరసింహా రావు, జి యం డి ఐ సి, మరియు మండల ప్రత్యేక అధికారి వై.రామకృష్ణ, తహశీల్దార్ గీత రాణి తదితరులు ఉన్నారు.

ఎంపిటిసి , జెడ్పీటీసీ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు

- సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష. -28 జెడ్పీటీసీ, 419 ఎంపీటీసీ ల కు ఎన్నికలు

నరసరావుపేట, అక్షర ప్రకాశం : పల్నాడు జిల్లాలో ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధ మయ్యాయి. సోమవారం సాయంత్రం నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజనా శ్రీహర్ష ఎన్నికల కార్యాచరణను వెల్లడించారు. ఎంపీటీసీలకు మండలాల్లోని రిటర్నింగ్ ఆఫీసర్లు నామినేషన్లు స్వీకరిస్తారని , జడ్పిటిసి లకు నరసరావుపేట ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష స్వీకరిస్తారని తెలియజేశారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఈరోజు 19.10.26 సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది.

నామినేషన్ లు అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 24వ తేదీ స్క్రూట్ ని జరుగుతుందని, అందులో రిజెక్ట్ అయిన నామినేషన్లకు 25వ తేదీన అప్పీల్ కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎంపీటీసీ అభ్యర్థులు ఆర్డిఓ ఆఫీసుల లోను, జడ్పిటిసి అభ్యర్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విత్ డ్రాయల్స్ మరియు ఫైనల్ కంటెస్ట్ ఇన్ క్యాండిడేట్స్ లిస్ట్ 27వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. నవంబర్ మూడో తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, కౌంటింగ్ నవంబర్ 5వ తేదీ ఉదయం 8 గంటల నుండి జరుగుతుందని, ఫలితాలు కూడా కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే విడుదల చేయడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. జిల్లాలోని 28 జెడ్పీటీసీ, 419 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. 12,42,000 మంది ఓటు హక్కు వినియోగించుకో నున్నార ని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ల కోసం 1,548 పోలింగ్ కేంద్రాలు (706 హైపర్ సెన్సిటివ్, 488 సెన్సిటివ్) ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కోసం ప్రతి మండల స్థాయిలో స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎంసీసీ టీమ్‌లను నియమించి, వారికి మెజిస్ట్రీరియల్ అధికారాలు అప్పగించారు. సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ద్వారా 24 గంటల పాటు తనిఖీలు కొనసాగు తున్నాయని తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష విజ్ఞప్తి చేశారు.

ఎంపిటిసి , జెడ్పీటీసీ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు

- సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష. - 28 జెడ్పీటీసీ, 419 ఎంపీటీసీ ల కు ఎన్నికలు

నరసరావుపేట, అక్షర ప్రకాశం : పల్నాడు జిల్లాలో ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వ హించేందుకు అధికార యంత్రాం గం సర్వసన్నద్ధ మయ్యాయి. సోమవారం సాయంత్రం నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజనా శ్రీహర్ష ఎన్నికల కార్యాచరణను వెల్లడించారు. ఎంపీటీసీలకు మండలాల్లోని రిటర్నింగ్ ఆఫీసర్లు నామినేషన్లు స్వీకరిస్తారని , జడ్పిటిసి లకు నరసరావుపేట ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ సంజనా శ్రీహర్ష స్వీకరిస్తారని తెలియజేశారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఈరోజు 19.10.26 సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ లు అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 24వ తేదీ స్క్రూట్ ని జరుగుతుందని, అందులో రిజెక్ట్ అయిన నామినేషన్లకు 25వ తేదీన అప్పీల్ కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎంపీటీసీ అభ్యర్థులు ఆర్డిఓ ఆఫీసుల లోను, జడ్పిటిసి అభ్యర్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు . విత్ డ్రాయల్స్ మరియు ఫైనల్ కంటెస్ట్ ఇన్ క్యాండిడేట్స్ లిస్ట్ 27వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. నవంబర్ మూడో తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, కౌంటింగ్ నవంబర్ 5వ తేదీ ఉదయం 8 గంటల నుండి జరుగుతుందని, ఫలితాలు కూడా కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే విడుదల చేయడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. జిల్లాలోని 28 జెడ్పీటీసీ, 419 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. 12,42,000 మంది ఓటు హక్కు వినియోగించుకో నున్నార ని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ల కోసం 1,548 పోలింగ్ కేంద్రాలు (706 హైపర్ సెన్సిటివ్, 488 సెన్సిటివ్) ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కోసం ప్రతి మండల స్థాయిలో స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎంసీసీ టీమ్‌లను నియమించి, వారికి మెజిస్ట్రీరియల్ అధికారాలు అప్పగించారు.

దీపావళి సామగ్రి

విక్రయాలలో భద్రతే ప్రదానం

కాలుష్యంలేని దీపావళి జరుపుకుందాం

గుంటూరు, అక్షర ప్రకాశం : దీపావళి సామగ్రి విక్రయాలలో భద్రతే ప్రదాన మని జిల్లా కలె క్టర్ సి.యం. సాయి కాంత్ వర్మ స్పష్టం చేశారు. దీపావళి సామగ్రి విక్రయాల దుకాణాలు ఏర్పాటు, భద్రతపై సోమవారం కలెక్టర్ కార్యా లయంలో సంబంధిత అధికా రులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సామగ్రి విక్రయాలకు సురక్షిత అవకాశాలు ఉన్న మైదానాలను గుర్తించాలని ఆదేశించారు. గుంటూరు నగరంలో విక్రయాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను గుర్తించే బాధ్యత నగర పాలక సంస్థ కమిషనర్ తీసుకోవాలని అన్నారు. ఎక్కడా అనుమతికి మించి నిలువలు ఉండరాదని స్పష్టం చేశారు. దుకాణాలు ఏర్పాటులో అత్యంత జాగరూకత వహించాలని, అగ్ని ప్రమాదాలు, పేలుడు వంటి సంఘటనలు జరగరాదని స్పష్టం చేశారు. దుకాణాలు సాధ్యమైనంత మేర నిర్ణీత దూరం పాటించాలని, ప్రజలు వచ్చుటకు, వెళ్ళుటకు ఎటువంటి రద్దీ లేకుండా మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటుకు ఒకే చోట అనుమతులు ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు.

కాలుష్యంలేని దీపావళి జరుపుకుందాం

కాలుష్యంలేని దీపావళి జరుపుటకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. నగరాల్లో ఇప్పటికే కాలుష్యం ఎక్కువగా ఉందని, దీపావళి రోజున లక్షలాది ప్రజలు పండగ జరుపుకోవడం వలన టపాసులతో ఎక్కువ పొగ వచ్చి మరింత కాలుష్యం పెరుగుతుందని చెప్పారు. వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం పెరుగుతుందని దీనిని ప్రజలు గమనించి వాయు, శబ్ద కాలుష్యం నియంత్రణకు తోడ్పడాలని అన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ దీపావళి సామగ్రి నిలువ ఉన్న భవనాలు, ప్రదేశాల వద్ద విద్యుత్ వైరింగ్, అగ్ని ప్రమాద కారకాలు లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, అదనపు ఎస్పీ జి.వి.రమణ మూర్తి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా, పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Published by : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. , Printed by : Nannuri Subba Rao, Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Printed at : Vijaya Printers (offset Printing), Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Published from : Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Editor : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Cell : 9848997263, E.mail : aksharaprakasam@gmail.com,